తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
29 సెప్టెంబర్ 2025
పేజీలు : 12
Follow :

## కొండారెడ్డిపల్లి

# దేశానికే ఆదర్శం

- రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి
- రూ.134 కోట్లకు పైగా వ్యయంతో కొండారెడ్డిపల్లిలో అభివృద్ధి పనులు
- అట్టహాసంగా ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు

**అచ్చంపేట సెప్టెంబర్ 28 జనం సాక్షి:** అభివృద్ధి పనులతో కొండారెడ్డిపల్లి గ్రామానికి మరింత మౌలిక వసతులు, సౌర విద్యుత్ గ్రామంగా ముఖ్యమంత్రి స్వగ్రామం కొండారెడ్డిపల్లి, దేశంలో రెండో గ్రామం, దక్షిణ భారత దేశంలో మొదటి గ్రామం, ప్రతి ఇంటికి ఉచిత సోలార్ ప్లాంట్ ఆదర్శ గ్రామంగా మారుతున్న సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం, అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభంతో కొండారెడ్డిపల్లి గ్రామం అభివృద్ధి దిశగా మరింత ముందడుగు వేస్తుందని, కొండారెడ్డిపల్లి అభివృద్ధిలో దేశానికే ఆదర్శం అని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు, వాకాటి శ్రీహరి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో 134 కోట్ల రూపాయల ఖర్చుతో కూడిన పలు అభివృద్ధి పనులను ప్రారంభోత్సవాలు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు మాట్లాడుతూ



ప్రజాసంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా ముందుకెళ్తాందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి, ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, ఎమ్మెల్యేలు డా. వంశీకృష్ణ, డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి, డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి, వివిధ శాఖల రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, కొండారెడ్డిపల్లి అభివృద్ధి కమిటీ చైర్మన్, కృష్ణారెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ కలిసి పాల్గొని అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ, జూపల్లి కృష్ణా రావు, వాకాటి శ్రీహరి, మాట్లాడుతూ మిగతా 2లో..



# రేజింతల్‌లో విచ్చలవిడిగా మద్యం

### మద్యం ప్రియులకు అడ్డాగా మారిన ప్రభుత్వ బడి

**న్యాల్ కల్, సెప్టెంబర్ 28, (జనం సాక్షి) :** కొరవడిన ఎక్సైజ్, పోలీస్ అధికారుల పర్యవేక్షణ, ప్రజా ప్రతినిధుల అలసత్వం, తదితర కారణాలతో మండలంలోని రేజింతల్ గ్రామంలో మద్యం అమ్మకాలు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. ప్రభుత్వ సంస్థలు, దేవాలయాల ఆవరణలు, జనసంచార ప్రదేశాలను తేడా లేకుండా గ్రామంలో మద్యం ప్రియులు అడ్డగా మార్చుకుని సేవిస్తున్నారు. విజయ దశమి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రభుత్వ విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడంతో ప్రభుత్వ బడుల ఆవరణలోని మద్యం సేవించడం పట్ల స్థానిక ప్రజానీకం



అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఎక్సైజ్, పోలీస్ అధికారులు దృష్టి సారించి ప్రభుత్వ బడుల ఆవరణలో మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజానీకం కోరుతున్నారు.

# ప్రమాద భరితంగా ఎల్కూరు చెరువు

### అలుగు పారుతున్నచెరువు నీళ్లు

**మల్దకల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం పరిధిలోని ఎల్కూర్ గ్రామ చెరువు నిండి కుండల నిండిఅలుగు పారుతుంది. గత రెండు రోజులు కురిసిన భారీ వర్షాలకు వరద నీరు చెరువులోకి చేరడంతో చెరువు పూర్తిస్థాయిలో నిండిఅలుగు పారుతున్నడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. చెరువు కట్ట పూర్తి స్థాయిలో మట్టి కరిగి అక్కడక్కడ గుంతలు ఉండడంతో ప్రమాదపు అంచుల్లో చెరువు ఉండడం వల్ల గ్రామ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మిగతా 5లో..





## ఎంపీ షెట్కార్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు

**న్యాల్ కల్, సెప్టెంబర్ 28, (జనం సాక్షి) :** జహీరా బాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్‌ను మండల పార్టీ నాయకులు కలిసి సన్మానించి సత్కరించారు. ఆదివారం జహీరాబాద్ పట్ట ణంలోని ఓ కార్యక్రమానికి వెళుతున్న సమ యంలో మండల పార్టీ నాయకులు న్యాల్ కల్‌లోని ఎస్సీ కాలనీ, గంగువార్ ప్రధాన కూడలి మర్యాదపూర్వకంగా కలిసి సన్మానిం చారు. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కే.భాస్కర్ రెడ్డి, జహీరాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సహకార సంఘం చైర్మన్ సిద్ధి లింగయ్య స్వామి, పార్టీ శ్రేణులు విజయ్, రఫీయుద్దీన్, సత్తయ్య, బలరాంరెడ్డి,కాశీనాథ్ పాల్గొన్నారు.

## నారింజలో కొనసాగుతున్న వరద ఉధృతి

### ప్రజానికం మరింత అప్రమత్తంగా ఉండాలన్న ఎమ్మెల్యే

**న్యాల్ కల్, సెప్టెంబర్ 28, (జనం సాక్షి) :** జహీరాబాద్ నియోజకవర్గంలో కురుస్తున్న ప్రతి భారీ వర్షాలతో నారింజ ప్రాజెక్టులో వరద ఉధృతి రోజుల తరబడి కొనసాగుతుందని, అటువైపుగా రాకపోకలు సాగించే వాహన చోదకులు, ప్రయాణి కులు, సమీప రైతులు, కౌలు రైతులు మరింత అప్రమత్తంగా ఉండాలని జహీరాబాద్ ఎమ్మెల్యే కే.మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ సూచించారు. ఆదివారం న్యాల్ కల్, జహీరాబాద్, ఝరాసంఘం మండలాల పరిధిలోని నారంజ ప్రాజెక్టును నేరుగా పరిశీలించారు. వరద ఉధృతి నేపథ్యంలో సమీపంలోని గ్రామస్తులు, రైతులు, కౌలు రైతులు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సంబంధిత ఇరిగేషన్ అధికారులు దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు గుండప్ప, విజయ్ కుమార్, తట్టు నారాయణ, వెంకటేశం, నరసింహ గౌడ్, నరసింహారెడ్డి, శ్రీకాంత్, అరుణ్, ప్రశాంత్, మాణిక్, అతీఫ్,తౌఫిక్, తదితరులు పాల్గొన్నారు.





## తనికెళ్ళ భరణి చేతుల మీదుగా హరికథ మూవీ రుద్ర వీరభద్ర పాట విడుదల

**మక్తల్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** ఐరావత సినీ కలర్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్మితమైన హరికథ సినిమాలోని ఒక ముఖ్యమైన పాటని ప్రముఖ తెలుగు నటుడు రచయిత తనికెళ్ల భరణి విడుదల చేశారు. ఈ సందర్భంగా నవంబర్ 7వ తేదీన హరికథ సినిమా విడుదలవుతుందని ప్రకటించారు. శివుడు మీద ఉన్న ఈ రుద్ర వీరభద్ర పాట చాలా బాగుందని తనికెళ్ల భరణి ప్రశంసించారు. పాట వినాలనుకునే శ్రోతలకు ఐరావత మీడియా యూట్యూబ్ ఛానల్ లో అందుబాటులో ఉంటుందని అన్నారు. మక్తల్ ప్రాంత వాసులతో రూపొందించబడిన హరికథ సినిమా భారీ స్థాయిలో సూపర్ హిట్ అయి, ఈ ప్రాంత వాసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని తనికెళ్ల భరణి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు అనుదీప్ రెడ్డి తో పాటు నిర్మాతలు రంజిత్ గౌడ్, వివేకానంద, రాఘవేందర్, కవిత లతో పాటు సమర్పకులు అశోక్ కల్లూరి, రాంపురం వెంకటేశ్వర్ రెడ్డి అందరూ ఈ ప్రాంత వాసు లేనని, చాలా వరకు మక్తల్ నియోజకవర్గం లోని చుట్టుపక్కల ప్రాంతాల్లో అద్భుతమైన లొకేషన్ లలో సినిమా ఆవిష్కరించారని, పూర్తిగా కుటుంబ సభ్యులందరూ కలిసి సినిమాను ఎంజాయ్ చేయవచ్చని, నవంబర్ 7వ తేదీన విడుదలవుతున్న హరికథ సినిమాను ఈ ప్రాంత వాసులే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా అందరూ వీక్షించాలని కోరారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణకు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు



**నారాయణపే జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 28(జనం సాక్షి):** నారాయణపేట పట్టణంలో తరుచూ ప్రధాన కూడళ్లలో రోడ్డు ప్రమాద నివారణకు అధికారులు స్పీడ్ బ్రేకర్స్ ను ఏర్పాటు చేశారు. సుభాష్ రోడ్ లోని సుభాష్ చంద్రబోస్ విగ్రహం ముందు పేరాపల్ల దామరగిద్ద ఇరువైపులా మార్గాల గుండా వచ్చే వాహనాల స్పీడ్ ను అడ్డుపడేలా, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు అయ్యేలా ఎమ్మెల్యేకు విన్నవించి పురపాలక సంఘం అధికారులు పట్టిం చుకునేలా అధికార పాలకుల అనుచరులుగా డిసిసి మాజీ అధ్యక్షుడు శివన్న సైన్యం సభ్యులుగా మేమున్నా మంటూ ప్రజల ప్రాణాలు పోకుండా ప్రణాళిక బద్ధంగా స్పీడ్ బ్రేకర్లను వేయించడం జరిగింది. ఈ ఏర్పాట్ల లో శివన్న సైన్యం టీం సభ్యులు బండి ఆనంద్ ,అన్వార్ అనిల్ ,కురువ మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


## భగత్ సింగ్ స్ఫూర్తితో డ్రగ్స్ నిర్మూలనకై పోరాడుదాం : పివైఎల్

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్28(జనం సాక్షి):** భగత్ సింగ్ ఆశయ సాధనకై పోరాడుదామని పివైఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్, మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాదగిరి పిలుపునిచ్చారు. భగత్ సింగ్ 118వ జయంతి సందర్భంగా కోట కొండ గ్రామంలో ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలదండ వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు ప్రతాప్ మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు యాద గిరి మాట్లాడారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు హాజీ, పివైఎల్ నాయకులు అంజి జి.మీరు, పివైఎల్ జిల్లా మాజీ నాయకులు ఇస్మాయిల్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సుభాష్, రాజు, జి. వెంకట్ రాములు, మిట్టే కాశీం ,బి.మహమ్మద్ రఫీ, బి. మౌలాలి, జి రాఘవేంద్ర, రామచందర్‌లు పాల్గొన్నారు.



# కొండారెడ్డిపల్లి దేశానికే ఆదర్శం





తెలంగాణ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తున్నట్లు, కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధిలో దేశానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర మంత్రులు దామోదర్ రాజనర్సింహ జూపల్లి కృష్ణారావు వాకాటి శ్రీహరి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉన్న మా ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య సేవలు, యువతకు నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఆ దిశగా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లి గ్రామం దేశంలోనే ఓ ఆదర్శ గ్రామంగా రూపుదిద్దుకుంది. ఇటీవల గ్రామంలోని 516 గృహాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు అన్నింటికీ సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామం విద్యుత్ స్వావలంబన సాధించిందని, కొండారెడ్డిపల్లి గ్రామ సౌర విద్యుత్ ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.10.53 కోట్లు. అందులో రూ.7.96 కోట్లతో సౌర విద్యుత్ పరికరాలు ఏర్పాటు చేశారు. రూ.2.59 కోట్లను మౌలిక వసతుల అభివృద్ధికి వినియోగించారు. గ్రామస్తులకు విద్యుత్ వినియోగంలో స్వాతంత్ర్యం కల్పించడమే కాదు, అదే సమయంలో ఆర్థిక ఆదాయాన్ని కూడా గ్రామ ప్రజలకు రాష్ట్ర ప్రభుత్వం కల్పించారు. పాఠశాలలు, అంగన్వాడీలు, ప్రభుత్వ భవనాలకు కూడా సోలార్ ఏర్పాటు, విద్యుత్ బిల్లుల లేకుండానే జీవిత జీవన విధానం, పర్యావరణ పరిరక్షణ, ఆర్థిక ఆదాయం రెండింటికీ దోహదం ఈ కార్యక్రమం పునరుత్పత్తి శక్తికి ప్రాధా న్యతనిచ్చే దిశగా రాష్ట్రస్థాయిలోని ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామాన్ని మార్గనిర్దేశం చేస్తుందని మంత్రులు తెలిపారు. ఒక్క నెలలోనే గ్రామస్తులు కి సుమారు రూ.5 లక్షల ఆదాయం సమకూరిందని మంత్రులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ కళాశాలల ఏర్పాట్ల తో పాటు, విద్యార్థులకు నైపుణ్యమైన వైద్య విద్యను అందించడంతోపాటు ప్రతి జిల్లాలో డయాబెటిస్ నుండి క్యాన్సర్ వరకు చికిత్స అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా డయాలసిస్ కేంద్రాలు ఏర్పాట్లు చేసిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన గంట (గోల్డెన్ అవర్)లోపు వైద్యం అందించే విధంగా తెలంగాణవ్యాప్తంగా ట్రామా సెంటర్లు ఏర్పాటు చేస్తామని మంత్రులు పేర్కొన్నారు. క్యాన్సర్ నివారణకు రాష్ట్ర ముఖ్యమంత్రి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, క్యాన్సర్ నివారణకు ప్రత్యేకమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రతి జిల్లాలో పాల శీతలీకరణ కేంద్రాల నిర్మాణానికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని మంత్రులు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో ప్రధానంగా రైతులు పాడి పరిశ్రమపై ప్రత్యేక దృష్టి సారించాలని మంత్రులు సూచించారు. పాల ఉత్పత్తుల ద్వారా అనేక లాభాలతో పాటు అధిక మొత్తంలో లాభాలు పొందవచ్చని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మొత్తంలో రోజుకు 30,000 లీటర్ల పాల సేకరణ చేసే మోడల్ బియంసియు లలో మొట్టమొదటి బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ మన బియంసియు కొండారెడ్డిపల్లి మాత్రమే. అదేవిధంగా ఆదునిక ప్రమాణాలతో ప్రయోగశాల పరికరాలు, ఇతర పనులకు మరో 1.05 కోట్ల రూపాయలతో ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రులు తెలిపారు. కొండారెడ్డిపల్లి-రాంనగర్ బిటి రహదారి, 50 లక్షల రూపాయలతో డ్వాక్రా భవనం, 35 లక్షల రూపాయలతో గ్రంథాలయం భవనం ఫస్ట్ ఫ్లోర్‌లో కల్చరల్ సెంటర్ పనులు ప్రారంభమయ్యాయి.

రాష్ట్రంలోనే తొలిసారిగా 10 కోట్లు 31 లక్షల రూపాయలతో వ్యవసాయ పంపుసెట్ల సోలరైజేషన్ కోసం మౌలిక వసతుల పనులకు శంకుస్థాపన చేశారు. 50 లక్షల రూపాయలతో కమ్యూనిటీ సెంటర్ నిర్మాణం, 55 కోట్ల రూపాయలతో కొండారెడ్డిపల్లి గేట్ నుండి పోల్కంపల్లి గ్రామం వరకు రహదారి మెరుగుదల పనులు (భూసేకరణతో సహా), కొండారెడ్డిపల్లి ఓవర్ హెడ్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి పోల్కంపల్లి వరకు మిషన్ భగీరథ గ్రిడ్ పైప్‌లైన్ పనులు ప్రారంభించబడ్డాయి. ఈ కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు, జిల్లా అధికార యంత్రాంగం, గ్రామస్థాయి నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అభివృద్ధి పనులు స్థానిక గ్రామ ప్రజల్లో ఆనందోత్సాహం కలిగించాయి.


## తండ్రి కంట్రోలర్.. కూతురు డిప్యూటీ కలెక్టర్



**నారాయణపేట జిల్లా బ్యూరో సెప్టెంబర్ 28(జనం సాక్షి):** నారాయణపేట పట్టణానికి చెందిన వీణ గ్రూప్ 1లో ర్యాంక్ సాధించి డిప్యూటీ కలెక్టర్ అయ్యారు. తండ్రి శ్రీనివాస్ ఆర్టీసి కంట్రోలర్‌గా పని చేస్తుండగా కూతురు వీణ డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికై రంగారెడ్డి శిక్షణ కలెక్టర్ ప్రభుత్వం నియమించింది. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో ఏడాదిపాటు శిక్షణ పొందనున్నారు. అనంతరం రాష్ట్రంలో ఏదేని జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా పోస్టింగ్ పొందుతారు. కాగా తమ కూతురు డిప్యూటీ కలెక్టర్ కావడం పట్ల ఆమె తల్లిదండ్రులు ఆర్టీసి కంట్రోలర్ శ్రీనివాస్, తల్లి వసుంధర ఆనందం వ్యక్తం చేశారు. కాగా వీణ మాట్లాడుతూ తను డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపిక కావడంలో తన తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో ఉందని అన్నారు. పేద ప్రజల కష్టాలు తీర్చి వారి జీవితాల్లో వెలుగులు నింపాలన్నదే తన ఆశయమని అన్నారు.

## మన్‌కీ బాత్ వీక్షించిన బిజెపి నాయకులు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్28 (జనం సాక్షి):** నారాయణపేటలో ఆదివారం ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలతో ముఖాముఖిగా నిర్వహించిన మన్ కీ బాత్ కార్యక్రమాన్ని నాగు రావు నామాజీ నివాసంలో ఆయనతో పాటు మాజీ కౌన్సిలర్ బాలాజీ మాంద్రే,పట్టణ బిజెపి అధ్యక్షుడు పోషల్ వినోద్ ,మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు,ప్రధాన కార్యదర్శి వడ్డే దత్తు,నాయకులు ప్రభంజన్,కిరణ్, మోగులప్ప, సూర్యకాంత్ ,కుమార స్వామి తదితర నాయకులు టివిలో వీక్షించారు. నాగురావు నామాజీ మాట్లాడుతూ ప్రజలతో మమేకమై ప్రతి నెలకొక సారి ప్రజలతో నేరుగా మాట్లాడి ప్రజల సమస్యలు సూచనలు స్వీకరించే ఏకైక ప్రధాని నరేంద్రమోడీ ఒక్కరే అని అన్నారు. ఇలాంటి ప్రధాని ఉండడం గర్వకారణమని అన్నారు.



# 11 నుండి ఇర్ఫాని దర్గా ఉర్సు ఉత్సవాలు

- హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్

- బార్గ ఇర్ఫానీ చేతుల మీదగా పోస్టర్ ఆవిష్కరణ



**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**
సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హజ్ హబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలు వచ్చేనెల 11 నుండి రెండు రోజుల పాటు జరుగనున్నాయని పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకుంటారని తెలిపారు. మొదటి రోజైన 11వ తేదీ సంగారెడ్డిలోని జామియా మస్జిద్ నుండి సాయంత్రం 5 గంటలకు గంధం ఊరేగింపు, రాత్రి 8గంటలకు ఇర్ఫాని దర్గాలో గంధారాధన, 9 గంటలకు ఆల్ ఇండియా ముషాయిరా ఉంటుందని అన్నారు. రెండవ రోజు 12వ తేదీ సాయంత్రం దీపారాధన, ఖవ్వాలి, అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులు హాజరు కానున్నారని తెలిపారు. భక్తులు ఉత్సవాల్లో అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ కోరారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు.



## రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

- ఆలయ నూతన చైర్మన్‌గా పేట శ్రీనివాస్

**సదాశివపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి)**
మండల పరిధి గ్రామంలోని శ్రీరామలింగేశ్వర ఆలయ నూతన పాలకమండలి సభ్యులు శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గ్రామ పెద్దలు పాలకమండలి సభ్యులతో ఆలయ ప్రాంగణంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన పాలకమండలి సభ్యులు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలన్నారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ గా పేట శ్రీనివాస్, వైస్ చైర్మన్ గా మన్నే వర ప్రసాద్, జనరల్ సెక్రెటరీగా నల్లాపురం బసప్ప, జెంట్స్ సెక్రటరీలుగా భూముల శ్రీనివాస్, కలాలి చంద్రశేఖర్, కోశాధికారిగా ముదిగొండ రమేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా తమ్మలి బుచ్చప్ప,ఎర్రగోళ్ల రామకృష్ణ, సలహాదారులుగా నాలాపురం ఈశ్వరప్ప, వర్కల రాజు, మంగలి లక్ష్మణ్, కారా పూర్తి కాశీనాథ్ ఎన్నికయ్యారు. అనంతరం చైర్మన్ తో పాటు పాలకమండలి సభ్యులను శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు,ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, మహిళలు పాల్గొన్నారు.

## బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఆర్థికసాయం

**కొమురవెల్లి (జనం సాక్షి) :**
మండలంలోని, గురువన్నపేట గ్రామానికి చెందిన కొత్వాల నర్సయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బొంగు రాజేందర్ రెడ్డి పరామర్శించారు. మృతుడి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.



## స్థానిక సంస్థల రిజర్వేషన్లు

**నంగునూరు, సెప్టెంబరు 28 (జనం సాక్షి)**
సిద్ధిపేట నియోజకవర్గంలోని వివిధ మండలాల మండల పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గాల(ఎంపీటీసీ) రిజర్వేషన్లు ఖరార్ అయ్యాయి.నంగునూరు మండల ఎంపీటీసీ, సర్పంచుల రిజర్వేషన్ల వివరాలు ఇలా ఉన్నాయి.
**ఎంపీటీసీ రిజర్వేషన్లు :** నంగునూరు జడ్పీటీసీ పదవి బీ సీ మహిళకు రిజర్వ్ కాగా, నంగునూరు ఎంపీపీ పదవి బీసీ జనరల్ కేటగినికి రిజర్వు అయింది. నంగునూరు ఎంపీటీసీ స్థానం ఎస్సీ జనరల్ కేటగిరీకి, ఖానాపూర్ ఎస్సీ మహిళకు రిజర్వ్ అయింది. పాలమాకుల, రాజగోపాలపేట, ఖాతా ఎంపీటీసీ స్థానాలు బీసీ జనరల్ కేటగిరీకి, మగ్దుంపూర్, తిమ్మాయిపల్లి ఎంపీటీసీ స్థానాలు బీసీ మహిళలకు కేటాయించారు. గట్ల మల్యాల, బద్ది పడగ ఎంపీటీసీ స్థానాలు అన్ రిజర్వుడ్ జనరల్ కేటగిరీకి, నర్మెట, అక్కెనపల్లి ఎంపీటీసీ స్థానాలు అన్ రిజర్వుడ్ మహిళలకు దక్కాయి. **సర్పంచి పదవుల రిజర్వేషన్లు :** సిద్దిపేట నియోజకవర్గంలోని నంగునూరు, చిన్నకోడూరు, నారాయణరావుపేట, సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాల గ్రామపంచాయతీల సర్పంచ్ పదవుల రిజర్వేషన్లు ఖరారయ్యాయి. నంగునూరు మండలంలో సంతోష్ నగర్ సర్పంచి పదవి ఎస్టీ జనరల్ కు కేటాయించారు. మగ్ధుంపూర్, నంగునూరు, ఘనపురం ఎస్సీ జనరల్ కు, బద్దిపడగ, ఖాతా సర్పంచి పదవులు ఎస్సీ మహిళలకు రిజర్వు అయ్యాయి. అంక్షాపూర్, ఖానాపూర్, సిద్ధన్నపేట, రాంపూర్, మైసంపల్లి బీసీ జనరల్ కు, రాజగోపాలపేట, పాలమాకుల, ముంద్రాయి, కోనాయిపల్లి, దుర్గపల్లి గ్రామాలు బీసీ మహిళలకు రిజర్వ్ అయ్యాయి. తిమ్మాయిపల్లి, అక్కెనపల్లి, అప్పలాయ చెరువు, వెంకటాపూర్ అన్ రిజర్వుడ్ కేటగిరీకి, గట్ల మల్యాల, నర్మెట, కొండం రాజు పల్లి, జేపీ తాండా అన్ రిజర్వుడ్ మహిళలకు కేటాయించారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్

**సదాశివపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి)**
కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆదివారం నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలంతా సుఖసంతోషాలతో జీవించాలని ఆ ఏడుకొండల స్వామిని కోరుకున్నానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,రాములు గౌడ్,ముద్ద నాగనాథ్, అమరేందర్ రెడ్డి పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గట్టు,సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**
గద్వాల నియోజకవర్గం గట్టు మండలం బల్గెర గ్రామంలో శుక్రవారం వడ్డే నాగప్ప గుడిసెలో కరెంట్ షార్ట్ సర్క్యూట్ తో గుడిసె దగ్ధమైంది. విషయం తెలుసుకున్న మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల హనుమంతు నాయుడు గారు దగ్ధమైన గుడిసెను సందర్శించి,బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు మరియు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కార్యక్రమంలో బాసు గోపాల్, సామెలు, రజిని, బాబు, బాసుబొజ్జయ్య నాయుడు,రాజు,చాకలి శ్రీనివాసులు, నాయుడు, వీరేష్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట జన గర్జనకు సభకు బయలుదేరిన బిఆర్ఎస్ శ్రేణులు



**చారగొండ, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** అచ్చంపేటలో జరిగిన జన గర్జన మహాసభకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ హాజరవుతున్న సందర్భంగా చారకొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. వాహనాలకు మాజీ ఎంపీపీ, సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ ఎండా జెండాను ఊపి ప్రారంభించారు. విజేందర్ గౌడ్ తిరిగి బిఆర్ఎస్ లో చేరటంతో మండల లోని బిఆర్ఎస్ కార్యకర్తలకు ఏంతో ఉత్సాహం నెలకొంది. ఈ జనగర్జన సభకు చారకొండ మండలం నుంచి దాదాపుగా 1000 మందికి పైగా బిఆర్ఎస్ శ్రేణులు బయల్దేరారు. ఈ జనగర్జన సభకు మండల పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున తరలి వెళ్లారు.

## మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ వేతనాలు వెంటనే పెంచాలి

- సిఐటియు మండలకో కన్వీనర్ జక్కుల ఆశన్న



**వీపనగండ్ల సెప్టెంబర్ 29( జనం సాక్షి)**
వీపనగండ్ల మండలం గోపల్ దీన్నే రిజర్వాయర్ దగ్గర మిషన్ భగీరథ చల్లా కంపేని లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ విత్తనాలు వెంటనే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో విధులు బహిష్కరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కో కన్వీనర్ ఈ సందర్భంగా జక్కుల ఆశన్న మాట్లాడుతూ మిషన్ భగీరథ కంపెనీ కార్మికులకు గత కొన్ని నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, వెంటనే పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, అలాగే కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేసారు. ధర్నా నిర్వహిస్తున్న కార్మికులను సంబంధిత అధికారులు వచ్చి ధర్నా చేరుకున్న కార్మికులతో మాట్లాడి సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.



## సమాజంలో ఆడపిల్లలను బతకనివ్వాలి

: ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 28 జనంసాక్షి :** సమాజంలో ఆడపిల్లలను, బతకనిచ్చి ఎదగనివ్వాలని ఎన్ఎఫ్ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్, అంబేద్కర్ చౌక్ ఎన్ఎఫ్ఐ డబ్ల్యూ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆఫీస్ నుంచి ఊరేగింపుగా అంబేద్కర్ చౌక్‌కు చేరుకొని సుమారు నాలుగు గంటల పాటు బొడ్డెమ్మలు కొట్టి ఆటలు ఆడి పాటలు పాడారు. 'బతు కమ్మ బతుకమ్మ ఉయ్యాలో ఆడపిల్లను బతకని ఇవ్వాలని ఉయ్యాలో" అంటూ పాడి ఆకట్టుకున్నారు. నేతలు మాట్లాడుతూ.. ఆడపిల్ల గడప దాటితే పాడవుతుందనే దురభిప్రాయం పోవాలన్నారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, నేతలు వెంకటమ్మ శంకరమ్మ శ్రీదేవి జ్యోతి జయశ్రీ సుమిత్ర సుప్రియ కురుమమ్మ, సిపిఐ ఏఐటీయూసీ నేతలు రమేష్ శ్రీరామ్ గోపాలకృష్ణ వంకా గోపాల్ వంశీ ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

## కళ్లకు గంతలు కట్టుకొని అలవోకగా అమ్మవారి ప్రతిరూపం

**సంగారెడ్డి, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**



శరన్నవరాత్రులు పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన న్యాల్కల్ గ్రామా నికి చెందిన ప్రఖ్యాత డాక్టర్ హెూతి బసవ రాజ్ శిల్పి అమ్మవారి ప్రతిరూపాన్ని కళ్ళకు గంతలు కట్టుకొని ఆలోకగా శిల్పాన్ని ఒక గంట పది నిమిషాల కాలా వ్యవధితో మూడు అడుగుల ఎత్తు తయారు చేశారు. మదిలో ఉన్న అమ్మవారి రూపాన్ని తలుచుకుంటూ మట్టిలో అమ్మవారి ప్రతిరూపాన్ని శిల్ప కారుడు కళ్ళకు గంతలు కట్టుకొని తయారు చేశారు. ప్రతి కళాకారుడిని మదిలో రకరకాల కళారూపాలు దాగి ఉంటాయి అని శిల్పి అన్నారు. ప్రతి మనిషి దేని పైన ఎక్కువ ఆలోచించుకుంటూ ఉంటాడో ఆ ఆలోచనలు మదిలో కనిపిస్తూ ఉంటాయి. ఆలోచనకు సంబంధించినటువంటి విష యాలు ఎప్పటికప్పుడు అతని కళ్ళ ముందు కనబడుతుంటాయి అదే విధంగా డాక్టర్ హెూతి బస్వరాజ్ శిల్పి అమ్మవారి ప్రతి రూపాన్ని కండ్లకు గంతలు కట్టుకొని మట్టిలో తయారు చేసినారు.అతని శిల్పాలు తయారు చేసే వర్క్ షాప్ లో దీన్ని తయారు చేశారు. మంచి విశ్వాసం నమ్మకం ఉంటే ఏ పని చేసిన భగవంతుని ఆశీర్వాదం ఎల్ల వేళలా ఉంటుంది అని శిల్పి తెలిపినారు. దేశ ప్రజలందరికీ బతుకమ్మ, నవరాత్రి దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## నరహరి బాలకృష్ణయ్యకు ఘన సత్కారం

**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 28(జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నరహరి బాలకృష్ణయ్య సేవలను గుర్తించి ఆదివారం మధ్యాహ్నం తుల్జా భవాని మండపంలో వారి దంపతులను ఆహ్వానించి ప్రత్యేక పూజలు నిర్వహించి వారి సాంప్రదాయ ప్రకారంగా నరహరి బాలకృష్ణ దంపతులను చీర సారే దుస్తులతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు హెచ్ ఆనంద్ జి, మోతీ కుమార్, నవీన్ హౌదేకర్, సంతోష్ కుమార్, సంతోష్ మోల్కరి, గోవింద్ జి, రాఘవ, నవీన్ పీజే తదితరులు పాల్గొన్నారు.



## పేట మార్కెట్ యార్డులో బతుకమ్మ పండుగ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి**
**సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**
నారాయణపేట వ్యవసాయ మార్కెట్ యార్డు లో ఆదివారంమార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి ఆధ్వ ర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సవా లు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా రైతులకు ప్రజలకు చైర్మన్ సదా శివారెడ్డి వైస్ చైర్మన్ కోణంగేరి హన్మంతు బతుక మ్మ పండుగ,దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమ ంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శరణప్ప, వెంకట య్య, రాజా రెడ్డి, సెక్రటరీ, సూపర్వైజర్ సంగ మేశ్వర, గంజ్ వ్యాపారులు కన్న జగదీశ్, శివకు మార్,సింగారం శ్రీనివాస్ రెడ్డి, వెంకోబా, అనంత రెడ్డి, దడ వాయిలు, హమాలీలు, మహిళ కార్మికులు, మార్కెట్ సిబ్బంది మార్కెట్ యార్డు షాప్ యజమానులు మహిళలు పాల్గొన్నారు.

**పురపాలక శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు**

**సంగారెడ్డి టౌన్ సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**
తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను శనివారం సంగారెడ్డి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ఆవరణలో సంగారెడ్డి మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. మహిళలు సంప్రదా యబద్ధంగా పూలతో బతుకమ్మలను పేర్చి నృత్యాలు చేస్తూ ఆనందంగా వేడుకల్లో పాల్గొన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,మహిళా ఉద్యోగులు, అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొని బతు కమ్మ పాటలతో సంబరాలను జరుపుకున్నారు.

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి



**చేర్యాల సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** మండలంలోని వీరన్న పేట గ్రామంలో తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆదివారం వీరన్నపేట గ్రామంలో లబ్ధిదారులు గీకురు రజిత ఇంటి నిర్మాణం వద్దకు వెళ్లి పనులను పర్యవేక్షించి అధి కారులతో ఫోన్ లో మాట్లాడి లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా డబ్బుల విషయంలో మాట్లాడి సకాలంలో లబ్ధిదారులకు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడు తూ.. సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన అనతి కాలంలో పేద బడుగు బలహీనవర్గాలకు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంజె మల్లేశం, చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు కొమ్మురవి, చేర్యాల పట్టణ అధ్యక్షుడు దాసరి శ్రీకాంత్, వీరన్న పేట మాజీ సర్పంచ్ కొండపాక బిక్షపతి, వీరన్న పేట గ్రామ శాఖ అధ్యక్షులు సుర్ణ శ్రీకాంత్, మధు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## నంగునూర్ మండల నూతన తాహసిల్దార్‌గా టీ మాధవి



**నంగునూరు సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
నంగునూరు మండలం నూతన తాహసి ల్దారుగా టీ. మాధవి ఆదివారం తహసిల్దార్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. గత నంగునూరు తాహసిల్దారుగా పనిచేస్తున్న సరిత మర్కుక్ మండలానికి బదిలీ కావడం జరిగింది. నూతనంగా వచ్చిన తాహసిల్దార్ మాధవి నారాయణరావుపేట మండలం నుండి నంగునూరు మండలానికి బదిలీపై రావడం జరిగింది. నూతనంగా వచ్చిన తాహసిల్దార్ కి ఆర్ఐ లు లింగం,జైసూర్య లు కార్యాలయ సిబ్బంది ఆపరేటర్లు పుష్ప గుచ్ఛాముతో సుస్వాగతం పలికారు.

## మాన్ కిబాత్ వీక్షించిన నాయకులు



**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 28(జనం సాక్షి):**
"దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర ఉంటుందనీ, ఈ కార్యక్రమం ప్రతి భారతీయుని హృదయానికి హత్తుకునేలా మారిందనీ" పదే పదే ప్రధానమంత్రి చెబుతుంటారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శాంతికుమార్ అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా అడ్డాకుల మండలం కనిమెట్ట గ్రామంలో విన్నారు. గ్రామంలోని 245వ బూత్‌లోని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాజేందర్ రెడ్డి నివాసంలో స్థానిక బీజేపీ కార్యకర్తలతో కలిసి వీక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ, ప్రముఖ బీజేపీ రాష్ట్ర నాయకులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, ఎగ్గని నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది రాజు, రాజేందర్ రెడ్డి, రమేష్, సాయి రామ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**మల్దకల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీమాన్ కి భాత్ కార్యకమనికి బీజేపీ మండల అధ్యక్షుడు తిరుపతి రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఏవి రెడ్డప్ప అధ్యర్య ంలో మాన్‌కి భాత్ వీక్షించారు. నాయకులు తిమ్మ ప్ప, బీజేవైఎం ఉపాధ్యక్షులు శివప్రసాద్, లక్ష్మి నారా ఓయణ, శ్రీను, కుమ్మరి వీరేష్, తిమ్మప్ప, రామాంజ నేయులు, చెట్టుకింది తిమ్మప్ప, రమేష్ పాల్గొన్నారు.



## బీసీ రిజర్వేషన్లు అడ్డుకుంటున్న హరీష్ రావు

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సందబోయిన తిరుపతి యాదవ్

**నంగునూర్, సెప్టెంబర్ 28 (జనం సాక్షి) :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కేటా యిస్తే దానిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్న సిద్దిపేట్ శాసనసభ్యులు హరీష్ రావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సండెబోయిన తిరుపతి యాదవ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు తన దగ్గర వ్యక్తులతో కోర్టులో కేసులు వేయడం బీసీ సమాజాన్ని అవమానించినట్టే అన్నారు. బీసీ లు రాజకీయంగా ముందుకు వెళ్తుంటే ఓర్వలేని హరీష్ రావు కాళ్లలో కట్టెలు పెడు తున్నారని మండిపడ్డారు. సిద్దిపేట్ నియోజక వర్గంలో గత 20 సంవత్సరాల నుండి బీసీల ఓట్లతోని ఎమ్మెల్యేగా గెలుపొంది అనేక పద వులు అను భవించి నేడు బీసీలు రాజకీ యం గా ఎదుగుతుంటే ఓర్వలేకపోతు న్నావా అని అన్నారు. ఖబర్దార్ హరీష్ రావు సిద్ది పేట్ నియోజకవర్గంలో ఎక్కడ కూడా తిరగ నివ్వ మని హెచ్చరించారు. హరీష్ రావుని రాజకీ యంగా బొంద పెడతామని హెచ్చరించాడు.

# శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు



పూజలు నిర్వహించిన జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి, దేవాలయ ట్రస్ట్ చైర్మన్ ఫౌండర్ జూలూరు రమేష్ బాబు

**కల్వకుర్తి సెప్టెంబర్ 28(జనం సాక్షి)**



కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో గత ఆరు రోజులుగా 37వ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించడం జరుగుతుందని దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవిలు తెలిపారు. ఆదివారం 7వ రోజు శ్రీ శాకాంబరీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం సుప్రభాత సేవ అభిషేకాలు, దంపతలచే కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం జాతీయ బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి బిజెపి పార్టీ నాయకులు శాకాంబరీ దేవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణానికి చెందిన జేఎస్ డాన్స్ అకాడమీ నిర్వాహకులు శేఖర్ ఆధ్వర్యంలో చిన్నరులచే నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. డాన్స్ మాస్టర్ శేఖర్‌ను చిన్నారులను మెమెంటోతో సన్మానం చేశారు. ఆనంతరం వాసవి క్లబ్ అంతర్జాతీయ ఆధ్వర్యంలో పది, ఇంటర్, డిగ్రీలో 98 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు 10 వేల రూపాయల స్కాలర్ షిప్ పట్టణానికి చెందిన 5 మంది విద్యార్థులకు వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు,అధ్యక్షుడు బాదం రాఘవేందర్‌లు అందజేశారు. ఈసందర్భంగా దేవాలయం చైర్మన్, వాసవి క్లబ్ అంతర్జాతీయ ఉపాధ్యక్షుడు జూలూరి రమేష్ బాబు మాట్లాడారు. పేద విద్యార్థులకు, మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ఉన్నత చదువులకు ఎంతో సహాయంగా ఉంటుందని తాను ఇలాంటి ప్రోత్సాహం కోసం రూ. 5 లక్షలు 50 మందికి సహాయం అందించారు. ఆదే విధంగా సంప్రదాయ బద్ధంగా దుస్తులు అలంకారంతో దేవాలయానికి వచ్చిన మహిళలకు లక్కీ డ్రా ద్వారా ఎంపికైన ఇద్దరికీ రాచూరి రాంమోహన్ సహకారంతో బహుమతులు అందజేశారు. ఆనంతరం పెద్ద మంగళ హారతి దాతల సహకారంతో భక్తులకు అన్న ప్రసాదం వితరణ కార్యక్రమా లు నిర్వహించినట్లు దేవాలయం చైర్మన్ పౌండర్ ట్రస్టీ జూలూరి రమేష్ బాబు, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గందె రవి, ఉత్సవ కమిటీ సలహాదారు వాస శేఖర్, కమిటీ ప్రధాన కార్యదర్శులు గుండ్ల రేవంత్, డి నితిన్, కోశాధికారిలు పోల గిరి బాబు, సంబ తరుణ్‌లు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు సభ్యులు పాల్గొన్నారు.

## కరెన్సీ నోట్లతో భక్తలకు దర్శనం



**మహబూబ్ నగర్ :**దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శ్రీ మహాలక్ష్మీ దేవి అలం కారణలో 7కోట్ల 77 లక్షల 77 వేల 777 రూపాయల కరెన్సీ నోట్లతో భక్తలకు దర్శనమిచ్చారు. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి. మహబూబ్ నగర్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని పెద్ద మొత్తంలో కరెన్సీ నోట్లతో అలంకరించి దక్షిణ భారత దేశంలో ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చారు. గత ఏడాది 6 కోట్ల 66లక్షల 66వేల 666 రూపాయలతో అలంకరించగా.. ఈ ఏడాది మరో కోటి 10 పదిలక్షల రూపాయలను జోడించి కొత్త శోభను తీసుకువచ్చినట్టు నిర్వహకులు వెల్లడించారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా పట్టణంలోని భక్తుల నుంచి సేకరించిన పట్టణ ఆర్యవైశ్య సంఘం కరెన్సీని ప్రత్యేకంగా అలంకరించి వేలాడదీశారు. గర్భగుడి నుంచి మొదలు మండపంలో పెద్ద ఎత్తున కరెన్సీ కట్టలను భారీ నోట్ల దండలతో వేలాడదిశారు. లక్ష్మీదేవి రూపంలో ఉన్న అమ్మ వారిని దర్శించుకునేందుకు భక్తులు భారీ ఎత్తున వస్తుండటంతో అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేయగా.. పూజలు, దర్శనాలు పూర్తి అయిన అనంతరం కార్యక్రమానికి హాజరయ్యే భక్తులం దరికీ అమ్మవారి ప్రసాదంగా రూపాయి కాయిన్ ను అందించనున్నారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు ఆరంభం నాటి నుంచి కన్యకా పరమేశ్వరి మాత ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారిని వివిధ రూ పాల్లో అలంకరిస్తూ పూజలు చేస్తూ వస్తున్నారు.

**శ్రీ రాముని రూపంలో అమ్మవారి దర్శనం**



**నారాయణపేట సెప్టెంబర్ 27(జనం సాక్షి) :** దేవి శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నారాయణ పేట జిల్లా కేంద్రం దూల్ పేట అంబా భవానీ మందిరంలో శ్రీ రాముని రూపంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భగా భక్తులు భజన కార్యక్రమాలు నిర్వహించారు.

**చాముండేశ్వరి దేవిగా అమ్మవారి దర్శనం**

**-పాల్గొన్న రిటైర్డ్ లెక్చరర్ దేవసినారెడ్డి కుటుంబ సభ్యులు**



**మానవపాడు, సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**

మానవపాడు మండల కేంద్రంలో.. దసరా శరన్నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అమ్మవారు చాముండేశ్వరి దేవిగా, ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అమ్మవారు శాకంబరీ దేవిగా భక్తులకు దర్శన భాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన దినేష్ రెడ్డి నిత్య రెడ్డి దంపతులు, వారి కుటుంబ సభ్యులు దేవసేనారెడ్డి, హేమలత, సుబ్బారెడ్డి, సులోచనమ్మ, దీప, పవన్ రెడ్డి, నీలిమ, నాని, శ్రీదేవి, సునీత, లసిక, శ్రీమాన్ రెడ్డి, ఆదిశ్వర్ రెడ్డి, సునీత,శ్రీదేవి, జ్యోతి, తదితరులు ప్రత్యేకంగా పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి వచ్చిన ప్రతి ఒక్కరికి అన్నదానం నిర్వహించారు.

**మహా చండీగ అవతారం ఎత్తిన అమ్మవారు**



**వీపనగండ్ల సెప్టెంబర్ 29 (జనం సాక్షి**

వీపనగండ్ల మండల పరిధిలోని కల్వరాల గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత మహాచండి అవతారంలో దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి పట్టుచీరతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**మహచండీగా.. శోభాయమానంగా**



**పాపన్నపేట, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. నారింజ రంగు వస్త్రాల అలంకరణలో ఆదివారం వనదుర్గమ్మ (కాళరాత్రి) మహాచండీ రూపంలో శోభాయమానంగా భక్తులకు దర్శనమిచ్చింది. అర్చకులు పార్థివ శర్మ రాజగోపురంలో మాతకు విశేష పూజలు నిర్వహించారు. గోకుల్ షెడ్ లో ఉత్సవ మూర్తికీ అర్చకులు శంకర్,రాజేష్ శర్మలు ప్రత్యేక పూజలు చేశారు. గర్భగుడి ప్రధాన ఆలయం ముందు నుండి వరద నీటి ప్రవాహం నిజాంసాగర్ జలాశయం కు కొనసాగుతుంది .

**సూర్యప్రభ వాహనంపై వేంకటేశ్వరస్వామి ఊరేగింపు**



**మక్తల్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :**

మక్తల్ పట్టణంలోని బ్రాహ్మణ వాడలో వెలసిన శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి 60వ వార్షిక బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి వారు సూర్యప్రభ వాహనంపై ఊరేగారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్యాంసుందర్ జోషి, సభ్యులు డి.వి.చారి, కరణం గోవిందరావు, వాది రాజు, హన్మేష్‌చారి, గోపాల చారి, కృష్ణ చారి, అరవిందచారి,వంశీజోషి తదితరులు పాల్గొన్నారు.



## ప్రమాద భరితంగా ఎల్కూరు చెరువు

మల్దకల్ మండలంలోని పెద్ద ఆయకట్టు చెరువు ఇది.చెరువు కట్టను పెద్దగా పెంచితే ఎలాంటి ప్రమాదం ఉండదని గ్రామస్తులు అంటు న్నారు. గ్రామానికి ఆనుకొని ఉన్నందున ప్రమాదం ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి ఉందని వెంటనే అధికారులు స్పందించి ఆయకట్టును చెరువు పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. గ్రామ ప్రజలు, చిన్నపిల్లలు, మూగజీవాలు, అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తరపున తెలియజేశారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ కూడా వెంటనే చర్యలు తీసుకో వాలని, చెరువు నిండి కుండల ఉండడంతో అలల తాకిడికి చెరువు కట్ట పైబాగాన మట్టి అక్కడక్కడ మట్టి కరిగిపోతుంది.మట్టి ఉండడం లేదు, మరో రెండు మూడు రోజులు వరుసగా భారీగా వర్షం కురిస్తే పెద్ద ప్రమాదమే అని సిపిఐ మండల కార్యదర్శి రంగన్న అన్నారు.చెరువు నిండి అలుగుకు నీరు పోయే దారిలో రబ్బర్ చెట్లు పెద్ద ఎత్తున మొలవడంతో ఎల్కూరు గ్రామ చెరువు ప్రమాద భరితంగా మారిందని ఆయన అన్నారు.ఏది ఏమైనప్పటికీ భారీ వర్షాలు కురిస్తేమాత్రం ఎల్కూర్ గ్రామ చెరువు ఎక్కడో ఒకచోట తెగిపోక తప్పదు. అధికారులు స్పందించి వెంటనే చెరువు కట్టనుఎత్తు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## మృతురాలి కుటుంబానికి నాగరాజుగౌడ్ ఆర్థిక సహాయం



**ఉర్కొండ సెప్టెంబర్ 28, (జనం సాక్షి)**

మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన బుద్దుల బుచ్చమ్మ అనారోగ్యంతో మరణించారు. ఈ విషయం తెలుసుకున్న ఇప్పపహాడ్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు రోహిత్ ఇంజనీరింగ్స్ అధినేత కొమ్మగోని నాగరాజు గౌడ్ వారి ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపం తెలిపి తక్షిన సహాయం 5000/-రూపాయలు వారి కుటుంబానికి అందజేశారు. దుబ్బ మైసయ్య , స్కూల్ చైర్మన్ దుబ్బ శివయ్య , దుబ్బ బాలస్వామి , మాజీ వార్డుసభ్యులు దుబ్బ రమేష్ . పగడాల పరశురాములు,.దుబ్బ మహేష్.నెలకుదురు రవితేజ, పగడాల మహేందర్, దుబ్బ చరణ్. తదితరులు పాల్గొన్నారు.

## కనువిందు చేసిన ఇంద్రధనస్సు

**నారాయణపేట సెప్టెంబర్28 (జనం సాక్షి):** నారాయణపేట మండలంలో ఆదివారం సాయంత్రం చూపరులను ఆకాశంలో ఇంద్రధనస్సు రెయిన్ బో కనువిందు చేసింది. ఓ పక్క ఎండ మరో పక్క వాన కురవడంతో సప్త వర్ణాలతో కూడిన హరివిల్లు కానవచ్చింది. ఈ అద్భుతమైన దృశ్యాన్ని పలువురు తమ సెల్ ఫోన్ లో బంధించారు. నారాయణపేట మండలం, సింగారం చౌరస్తాలో కనిపించిన దృశ్యామిది.





## అచ్చంపేట జన గర్జనకు బయలు దేరిన చంద్రయాన్ పల్లి బిఆర్ఎస్ శ్రేణులు

**చారకొండ, సెప్టెంబర్ 28(జనం సాక్షి)**
అచ్చంపేటలో జరిగిన జన గర్జనకు మండలంలోని చంద్రయాన్ పల్లి గ్రామం నుండి అప్పల శేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తెలంగాణ ఉద్యమమే ఊపిరిగా పురుడు పోసుకున్న గులాబీ పార్టీ అని ప్రతి పల్లె మళ్ళీ బిఆర్ఎస్ రావాలని కోరుకుంటుంది అని అని అన్నారు. బయలుదేరిన వారిలో మాజీ సర్పంచ్ సత్తయ్య గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కోళ్ల శ్రీను ,ఉపాధ్యక్షులు గడ్డమీది రామస్వామి,పసుల రాజురెడ్డి, కావలి సత్తయ్య, చిలికేశ్వరం శ్రీను,ఎర్ర గెల్వయ్య,జమ్ముల మాణిక్యం, కొత్ర రాములు, ఎలిమినేటి వెంకటయ్య,యువ నాయకులు మాడుగుల రవికుమార్,మాడుగుల మహేష్, బొల్లె కిరణ్, ముదిగొండ గెల్వయ్య, తదితరులు ఉన్నారు

## గ్రూప్-2 ఉద్యోగం సాధించిన మల్దకల్ పద్మశాలి ముద్దుబిడ్డ

**మల్దకల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**



తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ విడుదల చేసిన గ్రూప్ -2 ఫలితాలలో జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ గ్రామనికి చెందిన ధామ వెంకటేష్ పద్మావతి దంపతుల కుమారుడు దామ నందకుమార్ గ్రూప్ 2 ఉద్యోగం సాధించి సెక్రటేరియట్లో ఏఎస్ఓగా కొలువు దక్కించుకున్నాడు. విద్యాభ్యాసం ఈయన వ్యవసాయ కుటుంబానికి చెందిన వెంకటేష్ పద్మావతి మొదటి సంతానం. ఈయన 1 తరగతి నుండి4వరకు మల్దకల్, 5 నుండి 10 వరకు నాగార్జునసాగర్ గురుకుల, ఇంటర్ మహబూబ్నగర్, ఇంజనీరింగ్ హైదరాబాద్ లో ఉన్నత చదువులు చదవడం జరిగింది.అలాగే గ్రూప్ -2 గ్రూప్-3, గ్రూప్-4, మొత్తం 3 ఉద్యోగాలు అతి చిన్న వయస్సులో సాధించడం జరిగింది. అతి చిన్న వయసులో మూడు ఉద్యోగాలు సాధించిన నందకుమార్ ఇంకా భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు సాధించాలని మల్దకల్ గ్రామ ప్రజలు, పద్మశాలి కుల బాంధవులు ఆకాంక్షను వ్యక్తం చేశారు.

## హాస్టల్ వర్కర్లు ముందస్తు అరెస్టు

**అచ్చంపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి):**
16 రోజులుగా హాస్టల్ వర్కర్లు నిరవధిక సమ్మె చేస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకుండా సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. అచ్చంపేట పట్టణానికి భారతీయ సమితి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కేటీఆర్ వస్తున్న విషయాన్ని వర్కర్లు తెలుసుకొని కనీసం ప్రతిపక్ష నాయకుల దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తారని అనుకోని వర్కర్లందరూ కూడా కేటీఆర్ ను కలవడానికి ప్రయత్నం చేస్తుంటే పోలీసులతో ముందస్తుగా తెలుసుకొని ఉదయమే ఇంటింటికి తిరిగి వాళ్ళని అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండించారు. అక్రమ అరెస్టులతో ఉద్యమ పోరాటాలు అంచి వేయలేరని.. వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది నెలల నుండి జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తూ వర్కర్లు పండుగ పూట పస్తుల్లో ఉండే పరిస్థితి ఏర్పడిందని అట్టి విషయాన్ని పరిగణలోకి తీసుకొని వెంటనే వారి యొక్క జీతాలు వారి అకౌంట్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో హాస్టల్ వర్కర్లు పోరాటాన్ని ఉదృతం చేస్తామని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. అక్రమ అరెస్టు చేసిన హాస్టల్ వర్కర్ నాయకులు వర్కర్స్ యూనియన్ చేసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేందర్ రామ్లాల్ పద్మ విజయ సునీత తదితరులు ఉన్నారు.



# జోగిపేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ

### వేలాదిగా తరలివచ్చిన మహిళలు

**జోగిపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి)**
జోగిపేటలో సద్దుల బతుకమ్మ అట్టహాసంగా జరిగింది. గత వారం రోజులుగా వివిధ రకాల బతుకమ్మ లను పేర్చిన మహిళలు పెద్ద బతుకమ్మలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుండి గత వారం రోజులుగా సేకరించిన వివిధ రకాల పూలను భక్తిశ్రద్ధలతో పేర్చి ఆయా వార్డులలోని ప్రధాన కూడలి వద్ద బతుకమ్మ లను పెట్టి బతుకమ్మ ఆటలను ఆడి పాడారు. అనంతరం ఆందోల్ చెరువులో వాటిని నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఆయా వార్డులలోని వార్డు మాజీ కౌన్సిలర్లు బతుకమ్మలకు స్వాగతం పలికారు. 19వ వాడు మాజీ కౌన్సిలర్ గడిండ్ల రవీందర్ గౌడ్ తన వార్డులోని బతుకమ్మలకు గతేడాది మాదిరిగానే మొదటి ప్రైజ్ సెకండ్ ప్రైజ్ ప్రకటించారు మొదటి ప్రైజుగా పట్టుచీర సెకండ్ ప్రైజ్ పట్టు చీర ఇచ్చారు ఇది గత ఐదు సంవత్సరాలుగా పట్టు చీరలు ప్రకటించి గెలుపొందిన వారికి ఇస్తూనే ఉన్నామని తెలిపారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్



ఆధ్వర్యంలో అందోల్ చెరువు ప్రాంతాన్ని మహిళలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాటు చేశారు. జోగిపేట పోలీస్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా చూశారు. చెరువు వద్ద డాకూరి గాలయ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీళ్ల బాటిల్ పంపిణీ చేశారు అనంతరం మహిళలు చెరువు వద్ద బతుకమ్మను నిమజ్జనం చేసిన అనంతరం మహిళలు వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

# ఘనంగా భగత్ సింగ్ జయంతి





**మక్తల్, సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**
భగత్ సింగ్ 118వ జయంతి వేడుకలను ఎబివిపి, పిడిఎస్యు, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా మఖ్తల్ పట్టణంలోని నారాయణపేట క్రాస్ రోడ్ లో గల షాహిద్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎబివిపి రాష్ట్ర నాయకులు వినయ్, నగర కమిటీ సభ్యులు అభి, రంజిత్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి మహేష్, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిద్దు, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పృథ్వీరాజ్, కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి.చంద్రశేఖర్, మానవ హక్కుల కార్యకర్త మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

**యువతకు భగత్ సింగ్ స్ఫూర్తి కావాలి**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 28 జనంసాక్షి**
దేశ స్వాతంత్రం, సమసమాజ ఆశయం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి



పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శివ తదితరులు మాట్లాడారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాల్, గోపాలకృష్ణ, జయమ్మ శిరీష జయ శ్రీ వంశీ పాల్గొన్నారు.

**ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి**

**సంగారెడ్డి, సెప్టెంబర్ 29(జనం సాక్షి) :** భారత దేశం ముద్దు బిడ్డ, చైతన్యనికి మారు పేరు యువకుల ఆరాధ్యం షహీద్ భగత్ సింగ్ 118వ జయంతి సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సదాశివ పేట్ స్థానిక సిపిఐ కార్యాలయంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎంఏ రెహమాన్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాజద్దీన్‌లు మాట్లాడారు.

**నర్వ సెప్టెంబర్ 28(జనంసాక్షి):**
నర్వ మండల పరిధిలో గల యాంకి గ్రామంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ యువకులు వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.





## పెంపుడు కుక్కలకు వ్యాధి నిరోధక టీకాలు



**భూత్పూర్ సెప్టెంబర్ 28(జనంసాక్షి):** ప్రపంచ రేబిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలోని పశువైద్యశాలలో పెంపుడు శు నకాలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం పశు వైద్యాధికారి మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డివిఎహెచ్ఓ మధుసూదన్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు పంపిణీ చేశారు. అనంతరం యజ మానులకు పెంపుడు కుక్కల సంరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు చేశారు. పెంపుడు కుక్కల వల్ల ఇరుగు పొరు గు ఇళ్ల వారికి ఇబ్బంది కలుగకుండా చూసు కోవాలని సూచించారు. ఎడి డా. వెంకటేశ్వర్లు ,సిబ్బంది షేక్ జాన్,లతీఫ్, శోభా రాణి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి తాత్కాలికంగా రద్దు

**సంగారెడ్డి, సెప్టెంబర్ 28( జనం సాక్షి)**
29న సంగారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహిం చాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలి కంగా రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపా రు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేప థ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పనుల్లో నిమగ్నమై ఉండడంతో ఈ వారం ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి, దూర ప్రాంతాల నుండి వచ్చి ఇబ్బందులు పడకుండా సహకరించాలని కలెక్టర్ కోరారు.



# మహచండీ అవతారంలో అమ్మవారు



**- శ్రీ మహా చండి దేవిగా బంగారు మైసమ్మ తల్లి దేవత**

**జడ్చర్ల, సెప్టెంబర్ 28 (జనంసాక్షి):** మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవత శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 7వ రోజు శ్రీ మహా చండి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. దేవాలయ కమిటీ సభ్యులు గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, గుండు చంద్రశేఖర్ నాగమణి, యాదగిరి అనిత దంపతులు, నాగరాజు, భక్తులు హాసిని, రాహుల్, రాజేష్, రాకేష్, రామచంద్ర రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీ కాత్యాయని దేవిగా వాసవి మాత దర్శనం**

**- అతిథులకు ఘన సన్మానాలు**

**- కన్నుల పండుగగా శివపార్వతుల కల్యాణం**





**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 28(జనంసాక్షి):**




నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తున్న 55వ తేదీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉత్సవ కమిటీ అధ్యక్షులు, కమిటీ తో పాటు అలంకరణ దారులు శ్రీ కాత్యాయని దేవిగా అలంకరించారు. ఈ సందర్భంగా వాసవి మాతకు గులాబీ చీరతో పాటు జీరా రైస్ నైవేద్యాన్ని అందించారు. ఉత్సవ కమిటీ అధ్యక్షులు శివకుమార్ తో పాటు కమిటీ సభ్యులు మరియు పట్టణ ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

**రాఘవేంద్ర కాలనీ 1, 2 లలో :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ పక్కనగల రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్1, 2లలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 7 రోజు అమ్మ వారి ప్రత్యేక అలంకరణ తో పూజలు వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా వేదమంత్రో చరణాల మధ్య వైభవంగా నిర్వహించారు. శ్రీ మహా చండి దేవిగా కాలనీ మహిళలు ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించారు. పూజారి జి.శ్రీనివాస్ శర్మ, అయ్యప్ప దేవాలయం పూజారి గవ్వమటం విజయ్ కుమార్ శాస్త్రి లు శాస్త్రోక్తంగా వేదమంత్రాలమధ్య రోడ్ నెంబర్ 2 లో ఆగారం సునీల్ కుమార్ ,మాలతి దంపతులు , రాఘవేంద్ర కాలనీ రోడ్ నెంబర్ 1లో శివశక్తి యూత్ ఆధ్వర్యంలో నరసింహ రత్న దంపతులతో ప్రత్యేక పూజలు జరిగియాయి. కాలనీవాసులు రాధిక సాయి తేజ, నాగమణి, రేనమ్మ , అలివేల, మహేశ్వరి, రామేశ్వరి సువర్ణ , యాదమ్మ, ఇందిరమ్మ,కందికొండ గీత, వెంకటమ్మ, పద్మ,ఎల్ వేణు









గౌడ్,ఉదయ్ కిరణ్, శ్రీనివాసులు,చిన్నయ్య, నారాయణ, బాలస్వామి , కురుమయ్య,మహిళలు ,చిన్నారులు, భక్తులు తదితరులు అధిక సంఖ్యలో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు.

**పాలెం వెంకన్న దేవాలయంలో :** బిజినెపల్లి మండలంలోని పాలెం గ్రామంలోని శ్రీ అలెర్మెల్ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీ దుర్గ మాతను శ్రీ మహాచండి దేవిగా అలంకరించారు. కొండల్, వెంకట్ దంపతులు అభిషేక, దుర్గా పూజలో పాల్గొన్నారు. ప్రణవితేజ ఆధ్వర్యంలో చిన్నారులు ధాత్రేయ, శ్రావిక, రూపిక, క్రితిక, బ్రితిక, వర్ష చిన్నారులచే శ్రీ శారాదాంబ నమోస్తుతే శ్రీసరస్వతి, శ్రీ నవ్వదుర్గల నృత్యం లు భక్తులను ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులను సన్మానించారు. ఆలయ ప్రధాన అర్చకులు కురవి రామానుజా చార్యులు,జయంత్ ఆలయ సిబ్బంది ఆర్ శివకుమార్, కార్యక్రమంలో శ్రీపద్మావతి మాతృమండలి సభ్యులు,వాణి బాయి ఫ్రెండ్స్ యూత్ సభ్యులు ఆనంద్, వెంకటేష్, ఆనంద్ సింగ్ ,బిళ్ళకంటి వినయ్, పోతుల శ్రీనివాస్, వినయ్, సన్నీ, శషిధర్, నీలాధర్, మురళి,నర్సింహా,అల్లోజీ, పాల్గొన్నారు.

**శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో వాసవి మాత**

**మల్దకల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి) :** దసరానవరాత్రి ఉత్సవాలలో మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారిని శ్రీ లలితా త్రిపుర సుందరిదేవిగా అలంకరించి ఆలయఅర్చకులు రమేష్,రవి, చైతన్య,ప్రద్యుమ్నులు విశేష పూజలు, చండీహెూమాలు నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఆర్యవైశ్య మండల అధ్యక్షులు నాగరాజు,పట్టణ అధ్యక్షులు బాదామి శ్రీనివాసులు, వ్యవస్థాపకులు మనసాని నాగరాజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



**భక్తులకు అన్నదానం**

**సదాశివపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి)**

మహారాష్ట్రలోని తుల్జాపూర్ తుల్జా భవాని మాతను కుటుంబ సభ్యులతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పులిమామిడి రాజు.ముందుగా ఆలయ పురహితులు పండిత్ రోహిత్ కదం పరమేశ్వర్ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకం, దీక్షా సంకల్పం, గొంధలం పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పులిమామిడి రాజు మాట్లాడుతూ స్వయంభూ శక్తి స్వరూపిణి, ప్రజల సంక్షేమం కొరకు ,ప్రజల కష్టాలను తీరుస్తూ కోరిన వారికి కొంగుబంగారమై భక్తుల కోరికలు నెరవేరుస్తున్నటువంటి మహాశక్తి తుల్జాపూర్ భవాని మాతను దేవి నవరాత్రి ఉత్సవాలో దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అనంతరం పులిమామిడి రాజు తల్లి క్రీ, శే పులిమామిడి బాగమ్మ జ్ఞాపకార్థం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాలెల్మ రాము , రాణి, చంద్రశేఖర్, అఖిల్, పరమేష్, విగ్నేష్, సంజయ్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



**శ్రీ మహచండీ అవతారంలో అమ్మవారి దర్శనం**

**మల్దకల్ సెప్టెంబర్ 28 (జనంసాక్షి)**



దసరా నవరాత్రి ఉత్సవాలలోమల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయంలో అమ్మవారిని శ్రీ మహాచండిదేవిగా అలంకరించి ఆలయ అర్చకులు శ్రవణ్,మహిళలు విశేష పూజలు, నిర్వహించి పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు.

**శ్రీ మహాలక్ష్మి దేవిగా ముమ్మాదేవి**



**రాయికోడు,సెప్టెంబర్ 28,(జనం సాక్షి)**



మండల కేంద్రమైన రాయికోడులోని శ్రీ ముమ్మాదేవి ఆలయం ఔరంగానగర్ జంబిగి పీప్పాడపల్లి ఇటికపల్లి తదితర గ్రామాలలో దేవీ నవరాత్రి మహెూత్సవాలు అంగ రంగ వైభవంగా కొనసాగుతు న్నాయి. ఈ మహెూత్స వాలలో భాగంగా ఏడవ రోజు అయిన ఆదివారం మహాలక్ష్మి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

**శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సప్తశతి చండీయాగం**



**నంగునూరు సెప్టెంబర్ 28 (జనం సాక్షి)**

శ్రీదేవి శరన్నవరాత్రుల్లో భాగంగా సప్తశతి చండీయాగం ఘనంగా నిర్వహించారు. నంగునూరు మండలం తిమ్మాయపల్లి గ్రామంలో ది రాక్ స్టార్ యూత్ అసోసియేషన్, రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అమ్మవారు శ్రీ మహా చండీ దేవి అవతారంలో దర్శనం ఇచ్చారు. పురో హితులు అజయ్ శర్మ,పవన్ కుమార్ శర్మ మాట్లాడుతూ సప్తశతి చండీయాగంలో పాల్గొన్న వారికీ శ్రీ మహా చండీ దేవి అనుగ్రహంతో ఆయురారోగ్యాలు, సిరిసంపదలు, సిద్ధిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లారం-సుధాకర్ రెడ్డి,ఎల్లారెడ్డి , శ్రీనివాస్ రెడ్డి, నాగి రెడ్డి,వెంకట్ రాజిరెడ్డి , రవీందర్ రెడ్డి, అంజి రెడ్డి, ది రాక్ స్టార్ యూత్, రెడ్డి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**శాకంబరీదేవిగా దర్శనమిచ్చిన వైష్ణోదేవి అమ్మవారు**

**నారాయణపేట సెప్టెంబర్ 28 (జనం సాక్షి):**

నారాయణపేట మండలం, సింగారం గ్రామంలోని శ్రీగిరీ పీఠంపై కొలువైన భవానీ మాత ఆలయంలో దేవిశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు శ్రీ మహాచండీగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చన ప్రభంజన్ దంపతులు హెూమం నిర్వహించి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు తీర్థ ప్రసాదలు పంచి పెట్టారు. మహేష్, వెంకటరమణ, రాఘవేంద్ర సాగర్, రవి, వెంకటేష్, ఇందిర లక్ష్మయ్య , రాధిక, సంధ్యారాణి, యామిని, తదితరులు పాల్గొన్నారు.



**రజక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు**



**నారాయణపేట సెప్టెంబర్ 28(జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా నారాయణ పేట మాదివాలా రజక సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం లో జిల్లా రజక సంఘం అధ్యక్షు డు చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి భైరంకొండ సాయి బన్న,వెంకటప్ప, రఘు స్వాములు పాల్గొన్నారు.

**అయ్యప్ప ఆలయంలో నవ దుర్గా చండి హెూమం**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 28 :** చేర్యాల మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ నిర్వాహకులు ప్రతిష్టించిన దుర్గా మాత మండపం వద్ద ఆదివారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఏడవ రోజు అమ్మవారు మహాచండిక దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి ఆంజనేయులు గుప్త-శకుంతల, మల్యాల వేణు మోహన్- పుష్పలత, దుద్దెల్ల రాములు- భాగ్యలక్ష్మి దంపతులు వేదమంత్రోచ్చారణలతో నవ దుర్గా చండి హెూమంని నిర్వహించి ఆశీర్వచనం అందజేశారు.

**అన్నదానం చేసిన బండారి దంపతులు**

**శివ్వంపేట సెప్టెంబర్ 28 జనంసాక్షి :**



శివంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత వద్ద దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా 7వ రోజు అమ్మవారు భక్తులకు దుర్గాదేవిగా దర్శనమిచ్చారు. ఏడవ రోజున ప్రాంగణంలో జరిగిన శివపార్వతుల కళ్యాణ మహెూత్స వానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, బండారి సంతోష గంగాధర్ దంపతులతో ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండపంలో కొలువైన అమ్మవారి ని సుహాసిని రెడ్డి దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత జరిగిన శివ పార్వతుల కళ్యాణ మహెూత్సవంలో పాల్గొనగా, ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ సేవారత్న అవార్డు గ్రహీత బండారి సంతోష గంగాధర్ దంపతులు కళ్యాణ మహెూత్సవానికి హాజరైన భక్తులందరికీ అన్నదానం చేశారు.

